



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## 8న విశాఖకు ప్రధాని మోదీ

సాయంత్రం 4.15కు రాక.. రోడ్ షో

పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



## వాడే ఇంధనం ఆధారంగా వాహనాలకు స్టిక్కర్లు: సుప్రీంకోర్టు



## 'తెలుగు'లో చదివితే ఉద్యోగాలు రావన్నది అపోహే

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# రైతు భరోసా 12 వేలు

**ఎకరానికి సీజన్‌కు రూ.6 వేల చొప్పున చెల్లింపు.. సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు**



- భూమి లేని రైతు కుటుంబాలకు ఏటా 12 వేలు
- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా పథకం
- రేషన్ కార్డులు లేనివారికి నూతన కార్డులు
- ఈ 3 పథకాలు ఈ నెల 26 నుంచి అమల్లోకి
- వ్యవసాయ యోగ్యం కాని భూమికి భరోసా ఇవ్వం
- గతంలో 'ధరణి' వల్ల కొన్ని భూములకు అందింది
- రెవెన్యూ సిబ్బంది గ్రామాలవారీ వివరాల సేకరణ
- క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సీఎం

హైదరాబాద్, జనవరి 4 : రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీంతోపాటు భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ మూడు పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలు చేస్తామని ప్రకటించారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని క్యాబినెట్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన దాదాపు మూడు గంటలపాటు మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం క్యాబినెట్ భేటీ వివరాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వివరించారు. సీఎం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లోభాగంగా 'రైతు భరోసా' ఒకటి. దీనిపై ఎవరికి వారే ఊహించుకుని రకరకాల సమాచారంతో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఆ గందరగోళాన్ని దూరం చేస్తూ రైతులకు ఒక శుభవార్త వినిపించాలని నిర్ణయించాం. 'రైతు భరోసా' పథకం కింద వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సాయం అందజేస్తాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద

(మిగతా 2వ పేజీలో)



# గజగజ

- సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 6 డిగ్రీలు
- ఈ సీజన్‌లోనే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు
- సిర్పూర్‌లో 6.1 డిగ్రీలు
- రాష్ట్రంలో విజృంభిస్తోన్న చలిపులి

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకి అధికమవుతోంది. ముఖ్యంగా రాత్రి పూట అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో శనివారం ఉదయం 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటిదాకా రాష్ట్రంలో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే. కోహీర్‌లో గత ఏడాది ఇదే రోజున 13 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నమోదైన కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి. కోహీర్‌లో 6 డిగ్రీలు, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ)లో 6.1, తిర్యాణి మండలం గిన్నెధరిలో 6.2, అదిలాబాద్ జిల్లా అర్లి(టి)లో 6.2, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 6.3, కామారెడ్డి జిల్లా

(మిగతా 2వ పేజీలో)

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి దానిపై ప్రజల్లో నమ్మకం పెంచుతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచుతామని, అందుకే మధ్యాహ్న భోజన పథకానికి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా డొక్కా సీతమ్మ పేరు పెట్టామని తెలిపారు. ఉద్యోగాలు అడిగేవారిగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. యాప్‌లు, పని ఒత్తిళ్లు లేకుండా టీచర్లను విద్యాబోధనకు మాత్రమే పరిమితం చేస్తామని మంత్రి హామీ


(మిగతా 2వ పేజీలో)



# సాగర్ డ్యాం స్పిల్‌వేను పరిశీలించిన సీడబ్ల్యూసీ, కేఆర్‌ఎంబీ సభ్యులు

**స్టాప్ లాక్ గేట్ల ఏర్పాటుకు కేంద్రానికి నివేదిస్తామని వెల్లడి**

నాగార్జునసాగర్, జనవరి 4 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వేను శనివారం కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ), కృష్ణా నది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) సభ్యులు పరిశీలించారు. ప్రాజెక్టు నడక మార్గం పై నుంచి దెబ్బతిన్న స్పిల్‌వేని పరిశీలించి ఫొటోలు తీసుకున్నారు. ఈ విషయంపై కేంద్ర జలశక్తి శాఖకు నివేదికలు అందజేస్తామని సీడబ్ల్యూసీ సభ్యులు తెలిపారు. అనంత రం ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని, గ్యాలరీలను, క్రస్ట్ గేట్లను పరిశీలించారు. ప్రధాన జల విద్యుత్ కేం ద్రంలో మరమ్మతులు చేస్తున్న రెండో నంబరు టర్బైన్‌నూ పరిశీలించారు. అనంతరం విజయవిహార్ అతిథి గృహంలో సీడబ్ల్యూసీ సీనియర్ జాయింట్ కమిషనర్ విలేకరులతో మా ట్లాడారు. సాగర్ ప్రాజెక్టును పరిశీలించి పటిష్టతకు చేపట్టాల్సిన పనుల గురించి, అలాగే ఏపీ, తెలంగాణ మధ్య నె లకొన్న నీటి వివాదాల గురించీ తెలుసుకున్నట్లు చెప్పారు. సాగర్ ప్రాజెక్టు బలోపేతానికి గతంలో రూ.160 కోట్లు కావాలని నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరు, స్పిల్‌వే మరమ్మతులు, డ్యాంకు స్టాప్ లాక్ గేట్లు అమర్చడంపై నివేదికలు తయారుచేసి కేంద్ర జలశక్తి శాఖ ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కాగా, సాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రం పటిష్ఠంగానే ఉందని సాగర్ జలవిద్యుత్ కేంద్రం సీఈ మంగేషకుమార్ తెలిపారు.

# పెంచిన హామాలీల రేట్ల జీవో విడుదల చేయాలి

## 4వ రోజు కు చేరుకున్న సివిల్ సప్లయి హమాలీల సమ్మె



దేవరకొండ జనవరి 04 వార్త మిర్రర్ : దేవరకొండ లోని సివిల్ సప్లయి గోడౌన్ ముందు సివిల్ సప్లయి హమాలీ కార్మికుల సమ్మె 4వ రోజు కు చేరుకుంది. సమ్మె కు సంఘీభావం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ పల్లా నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందన్నరు. గతంలో సివిల్ సప్లయి కమిషనర్ కార్మికులతో ఒప్పుకున్న ప్రకారం జీవో అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు పెరిగిన రెట్ల G.O అమలు చేయకపోవడం వెనుక ఉన్న మతలబు కార్మికులకు అర్థం కావడం లేదన్నరు రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు అంగన్వాడీ సెంటర్లకు ఎండీఎం పిల్లలకు జరుగుతున్న ఇబ్బందులకు కారణం కమిషనర్ అన్నారు. ఒప్పుకున్న రెట్ల ఒప్పంద జీవో 3 నెలలు ఐనా అమలు చెకపోవడం ఏంటని మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలతో సహా ఒప్పంద G.O. ను అమలు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించి కార్మికులకు 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించకపోతే సమ్మె కొనసాగుతుందని ఆయన తెలియచేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ సప్లై అధికారులు అంగీకరించిన విధంగా క్వింటాల్ ఎగుమతి దిగుమతి 29 రూపాయలు వెంటనే చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియార్స్ తో సహా మొత్తం డబ్బులు విడుదల చేయాలని ఆయన కోరారు అగ్రిమెంట్ కాలపరిమితి ముగి సి సంవత్సరం దాటిన నేటి కూడా కొత్త రేట్లు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు ప్రజలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు , AISF జిల్లా అధ్యక్షులు వి ఆంజనేయులు సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు అధ్యక్షులు బి ఆంజనేయులు శ్రీశైలం, మహేశ్,శివ చింటూ,రమేష్,శ్రీను, సాయి గణేష్ వెంకన్న, అనిల్ చంటి.సీపీఐ నాయకులు వెంకటయ్య అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ జనవరి 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం మున్సిపల్ కమిషనర్ ,కౌన్సిలర్లు,సిబ్బంది వారు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. గత 10 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.వాటికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. త్వరలో దేవరకొండ ఉన్న 100పడకల ఆసుపత్రిని 200పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నాం.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ,కౌన్సిలర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# సీపీఐ శాఖల విస్తరణకు కృషి చేయాలి

## సీపీఐ జాతీయ కౌన్సిల సభ్యులు పల్లా వెంక రెడ్డి పిలుపు



దేవరకొండ జనవరి 04 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లో కొత్త సిపిఐ శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం దేవరకొండ పల్లా పర్వత రెడ్డి భవన్ లో జరిగిన నియోజకవర్గ పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా గ్రామ గ్రామానికి విస్తరించాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తించి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు పార్టీ శ్రేణులు అన్ని గ్రామాలు తిరిగి కొత్త శాఖలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. దేవరకొండ నియోజకవర్గానికి సాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,మాజీ ఎంఎల్ఏ వి యాదగిరిరావు సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి వెంకట రమణ , తుమ్ బుచ్చిరెడ్డి కనకాచారి సుదర్శన్ రెడ్డి వెంకటయ్య అచ్చయ్య వి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ-కాంగ్రెస్ పొత్తు

## ఆ పార్టీలు దీనిని బహిరంగంగా ప్రకటించాలి: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ–కాంగ్రెస్లు తమ మధ్య పొత్తు ఉందనే విషయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఆప్ లక్ష్యంగా ఈ రెండు పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ కేజ్రీవాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. కొందరు మీడియా వ్యక్తులు మినహా మరెవరూ కాంగ్రెస్ను సీరియస్గా తీసుకోవడం మానేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలు రెండు తెరవెనుక మైత్రిని సాగిస్తున్నాయని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్ల మధ్య హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పొసగలేదు. అప్పటి నుంచి రెండు పార్టీల నేతలు కత్తులు దూసుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ కేజ్రీవాల్ను జాతి వ్యతిరేకి అంటూ విమర్శించడం..ప్రతిగా కేజ్రీవాల్ కాంగ్రెస్ పార్టీని ఇండియా కూట మి నుంచి బయటకు పంపించేయాలని ఇతర పార్టీలను కోరుతాననే దాకా వెళ్లింది. శనివారం ఫిరోజ్షా మార్గంలోని తన నివాసం ఎదుట పంజాబ్కు చెందిన మహిళలు నిరసనకు దిగడంపై కేజ్రీవాల్ స్పందిస్తూ.. 'వీరు పంజాబ్ మహిళలు కారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వారు. పంజాబ్ మహిళలకు ఆప్పై నమ్మకముంది. వాళ్లు మమ్మల్ని విశ్వసించారు'అని చెప్పారు. బీజేపీకి ఒక ఎజెండా లేదు. ముఖ్యమంత్రి అభ్యర్థే లేరు. నాపై విమర్శలు చేయడం ద్వారానే బీజేపీ నేతలు ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# కేంద్రంలో చక్రం తిప్పుతాం

రైతుల నుంచి ప్రమాణ పత్రాలు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతు బంధు కోసం ఎవరికీ దండం పెట్టలేదని, దరఖాస్తు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగులకు, ఐటీ కట్టేటోళ్లకు భరోసా కట్ చేస్తానని చెప్పడం సరికాదన్నారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అన్నట్టుగా పరిస్థితి ఉందన్నారు. మొహం బాగ లేక అద్దం పగులగొట్టినట్లు.. పరిపాలన చేతకాక రాష్ట్ర పరిస్థితి బాగా లేదని చెబుతున్నారని దుయ్యబట్టారు. రేవంత్రెడ్డి ఆరు గ్యారెంటీలపై ప్రతి నెలా ఒక్కో కార్యక్రమం పెట్టుకుందామని, కాం గ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసే బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా గులాబీ దండుదేనని అన్నారు. న్యాయ నిపుణుల సూచన మేరకు ఫార్ములా–ఈ కేసులో విచారణకు హాజరవుతానని తెలిపారు. ఏసీబీ, ఈడీ పెట్టినవి తప్పుడు కేసులేనని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా తనపై ఆరు కేసులు పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గెలిస్తే సీఎం రేసులో కేటీఆర్, కవిత ఉంటారంటూ జరుగుతున్న ప్రచారం తప్పని, కొందరు బుద్ధి తక్కువవాళ్లు చేసే ఇలా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, కచ్చితంగా అవుతారని పేర్కొన్నారు. మేడిగడ్డ కొట్టుకుపోవాలని, కేసీఆర్కు చెడ్డపేరు రావాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సరం గడిచినా బ్యారేజీకి ఎందుకు మరమ్మతు చేయడం లేదని, బ్యారేజీని వీళ్లే ఏదో చేశారని తనకు అనుమానం ఉందని అన్నారు.

# లోయలో పడ్డ ఆర్మీ వాహనం.. నలుగురు సైనికులు దుర్మరణం

శ్రీనగర్: జమ్ము కశ్మీర్లో ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ ట్రక్కు లోయలో పడిపోవడంతో నలుగురు సైనికులు మృతి చెందారు. ఇద్దరు సైనికులు ప్రమాదం జరిగిన కాసేపటికే చికిత్స పొందుతూ కన్నుమూయగా, చికిత్స పొందుతున్న మరో ముగ్గురిలో ఇద్దరు చనిపోయారు. దాంతో చనిపోయిన సైనికుల సంఖ్య 4కు చేరింది. ఈ విషయాన్ని ఆర్మీ అధికారులు ధృవీకరించారు. శనివారం ఉదయం బాందీపుర జిల్లా సదర్ కూట్ పయెన్ ప్రాంతంలో సైనికులతో ఓ ట్రక్కు వెళ్తోంది. అయితే ఒక్కసారిగా అదుపు తప్పి దొర్లుకుంటూ పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వాళ్లను ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించి మొత్తంగా నలుగురు సైనికులు చనిపోయినట్లు సీనియర్ ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు.

# నాడు తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను పొగిడి-నేడు మంత్రి పదవి కోసం ఆ మహానేతను అరెస్టు చేస్తామనడం సమంజసం కాదు.!

## ::: బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ (గణేష్ సాగర్) : తెలంగాణ సాధన కోసం పోరాడి సాధించినప్పుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని గొప్ప నాయకుడు అని, వారికి ఎవరు సాటి రారని, పొగిడిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నేడు మంత్రి పదవి కోసం నేను మంత్రిని అయితే కేసీఆర్ ను కేటీఆర్ ను జైల్లో పెడతారని ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదని అన్నారు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని తప్పుదోవ పట్టించి, నేడు ఆ నీళ్లతోనే నేడు యాదాద్రి భువనగిరి జిల్లా లోని అనేక చెరువులు నింపడానికి బసవపురం రిజర్వాయర్ ద్వారా నీళ్లు పంపిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారు, అది కేసిఆర్ గొప్పతనాన్ని మీరు గుర్తించాలి అని అన్నారు, మీ అన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవంలో ఈ దేశంలోనే ఒక చరిత్ర, దేశంలోని కొన్ని రాష్ట్రా ల్లో సచివాలయాలు కూడా ఇలా ఉండయని కేసీఆర్ ను పొగిడిన విషయం మర్చిపోయారని గుర్తు చేశారు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యను బిజెపి కేంద్ర ప్రభుత్వం కూడా పరిష్కారం చూపలేదని, మిషన్ కాకతీయ , మిషన్ భగీరథ తో జిల్లాలోని ఫ్లోరైడ్ సమస్యను కేసీఆర్ పరిష్కరించాడని గుర్తు చేశారు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సస్యశ్యామలం కోసం బస్వాపురం, శివన్నగూడెం రిజర్వాయర్లను నిర్మించి, యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషిచేసింది కేసీఆర్ అని అన్నారు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను నిలబెట్టి ఎంత అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వం చేసిందో గుర్తు చేసుకోవాలని తెలిపారు, మంత్రి పదవి కోసం అవాకులు చివాకులు చేస్తే నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రజలు అన్ని గుర్తిస్తారని గుర్తు చేశారు, సామాజికవేత్త, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



# విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేత...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : స్వర్గీయ భరత్ భూషణ్ అగర్వాల్ జయంతి సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ కోయలగూడెం లో రాహుల్ అగర్వాల్ వారి మిత్రులు పోలిశెట్టి రమేష్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత సత్య నారాయణ కృష్ణమూర్తి పాఠశాలకు విచ్చేసి వారి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సల్వాది దుర్గయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నిర్మల, మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ, మాజీ ఎంపిటిసి ఈశ్వరమ్మ, మాజీ పాఠశాల చైర్మన్ అశోక్,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# డ్రగ్స్,మాదకద్రవ్యాలు, సామాజిక మాధ్యమాలపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4 : జగిత్యాల జిల్లా రాయికల్ లోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల అవగాహన సదస్సులో సమాజంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తమ పిల్లల పైన అవగాహన కలిగి ఉండాలని మరియు విద్యార్థి యొక్క అడుగుజాడలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని, సమాజం కొత్త పోకడలు తొక్కుతున్న తరుణంలో సామాజిక మాధ్యమాలకు పిల్లలు బానిసలు కాకుండా వారికి కావలసినంత ఒక గంట టైము రోజువారి కేటాయించాలని వారితో ప్రేమగా మాట్లాడి వారి అభిరుచులకు తగ్గట్టుగా భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలని, చదువుతోపాటు పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ యజ్ఞశ్రీ,, అనిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు..



# అందుల అక్షర శిల్పి లూయిస్ బ్రేయిలీ జయంతి సందర్భంగా పాల ప్యాకెట్ల పంపిణీ

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 4:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని లింగ వారి గూడెం గ్రామంలో ఎన్నో చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన అందుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా మా గురువు చారిటబుల్ ట్రస్ట్ బికుమండ్ల సుధీర్ సమకూర్చిన సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కోఆర్డినేషన్లు లింగ వారి గూడెం ప్రాథమిక పాఠశాల ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు చదువుతున్న బడి పిల్లలకు మినరల్స్ కలిగిన పాల ప్యాకెట్లను సొసైటీ అధ్యక్షులు కత్తుల బాలకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది అలాగే స్టోరీ బుక్స్ కొన్ని వస్తువులు ఇప్పించే ప్రయత్నం చేస్తానని తెలిపారు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంధ్యారాణి గారు బడిస్థితిగతుల గురించి వివరించారు మరియు ఉపాధ్యాయుడు పి శ్రీధర్ మరి కొన్ని సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో నరసింహ, స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4 : 2025 కొత్త సంవత్సరం లో రైతులకు పీఎం, కిసాన్ సన్మాను యోజన నిధి కింద సంవత్సరానికి ?10,000 కు పెంచుతూ జీవో మంజూరు చేసినందుకు గాను భారతీయ జనతా పార్టీ మైతాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మరియు ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేశారని రైతులకు అండగా నిలుస్తున్నారని బిజెపి గ్రామ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, గ్రామ సీనియర్ నాయకులు శివనీతికిష్టయ్య, క్యాసనూరి జగదీశ్వర్, పాలడుగు లింగారెడ్డి బాలపల్లి ఆనందం, మోత్కూరి చిన్న కిష్టయ్య, శివ నీతి అమరేందర్, దేశ వేణి శ్రీనివాస్, గంగారెడ్డి, రాయి రాజు, భేతి సత్యనారాయణరెడ్డి, మహేష్, రాజశేఖర్, లింగారెడ్డి, బాపురెడ్డి సంజీవరెడ్డి పాల్గొని పాలాభిషేకం చేశారు. మండలం లోని రామాజీపేట గ్రామం లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరియు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ఉప అధ్యక్షుడు కోల శంకర్, గ్రామ సీనియర్ బూత్ అధ్యక్షులు ఎనుగంటి నాగరాజ్, బోయినీ నరేందర్, పల్లికొండ రవి కిరణ్, గ్రామ సీనియర్ నాయకులు అయిన్లేని ఎర్ర రెడ్డి, ఇద్దాం స్వామి రెడ్డి, ఆర్మూరు నరేందర్, ఇద్ధం గంగారెడ్డి, అంబల్ల అర్జున్ రెడ్డి, గోనే సోమయ్య, కనికరం రాజేష్, నేతుల తిరుపతి, ఆర్మూర్ రవి, బొడ్డుపల్లి రామ్, ఎనుగంటి అంజిత్, ఎనుగంటి మహి, గురు రాజు, కంటే భూమేష్ పాల్గొని పాలాభిషేకం చేశారు.

# మురుగు కాలవ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం





మిర్యాలగూడ జనవరి 4:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్, తహసిల్ కార్యాలయం వెనుక ఉన్న భారీ డ్రైనేజీలో చేత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన మాయమైంది. మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన మురుగు కాల్వలు రెండున్నాయి. ఒక కాల్వ నందిపాడు శివారు నుండి రాజా రైస్ మిల్, ఉస్మాన్ పుర, సీతారాంపురం, బంగారిగడ్డ, సాకలిబజార్, రాంనగర్, షాబు నగర్, తాల్లగడ్డ గుండా అప్పలమ్మ చెరువులో మురుగు నీరు కలుస్తాయి. అదేవిధంగా రవీంద్రనగర్ నుండి హనుమాన్ పేట, అశోక్ నగర్, వాసవికాలనీ, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోబనగర్, సుందర్ నగర్, సబ్ కలెక్టరేట్, తహసీల్ కార్యాలయం, విద్యానగర్, గాంధీనగర్ గుండా అప్పలమ్మచెరువులో మురుగు నీరు కలుస్తాయి. మురుగు కాల్వల్లో పేరుకుపోయిన మురుగు తీయకుంటే కాల్వ వెంట ఉన్న పల్లపు ప్రాంతాల ఇళ్లు ముంపుకు గురయ్యేవి. అయితే ప్రతి ఏటా 30 లక్షల రూపాయల ఖర్చుతో పూడిక తీసే పనులు మున్సిపల్ ఆధ్వర్యంలో చేసేవారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు పనులు చేపట్టేందుకు ప్రతిపాదించిన పూడిక తీసే పనులు చేపట్టలేదు. ఈ మురుగు కాల్వ డివిజన్ ప్రధాన కార్యాలయం సబ్ కలెక్టరేట్ గుండా పోతున్న పేరుకు పోయిన మురుగు తొలగించక పోవడంతో దుర్వాసన, చెడు గాలులు వీయడం కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, వచ్చే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాల్వలలో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాహనదారులకు 300 హెల్మెంట్ ల పంపిణీ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో జనవరి మాసమంతా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో జనవరి నెలలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా వాహనదారులకు 300 మందికి హెల్మెట్స్ లను పంపించేశారు, మునుగోడు పట్టణ కేంద్రంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను యువత పాటించడం లేదని ప్రయాణంతో చేసే తప్పులతో జీవితాలు, కుటుంబాలు నష్టపోతున్నాయని తెలిపారు. మనకు నగరం అతి సమీపంలో ఉండడంతో ప్రతి పని మీద నల్లగొండ, హైదరాబాద్, చౌటుప్పల్, ఈ ప్రాంతాలకు టూ వీలర్స్ పైనే ప్రజలు వెళ్తారని, హెల్మెట్లు వాడడం లేదని దాంతో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్నాయని తెలిపారు, మునుగోడు లోనే కాదు నా నియోజకవర్గంలో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మునుగోడు ప్రజలు పాల్గొన్నారు

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ఇచ్చారు. ర్యాంకులు కార్పొరేట్ కళాశాలలకే పరిమితం కాదని ఇకపై ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కూడా ర్యాంకులు సాధిస్తారని, అందుకోసం ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు అందిస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేంగా ఈగల్ టాస్క్‌ఫోర్స్ ప్రారంభమైందని, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు లోకేశ్ సూచించారు. టీడీపీ ఒక్కసారి మాత్రమే గెలిచిన మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంచుకుని ఒకసారి ఓటమి పాలైనా పట్టువదలకుండా అక్కడ రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచి చూపించానని చెప్పారు. జీవితాన్ని ఓ పరీక్షగా భావించి శ్రమించి ఉన్నత విజయాలు అందుకోవాలే తప్ప ఒకసారి పరీక్ష తప్పినంత మాత్రాన ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమ, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, విశాఖపట్నం జిల్లాలోని వేర్వేరు కళాశాలల్లో భోజన పథకాన్ని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పకడ్బందీగా అమలు చేస్తామని, ఇంటర్ విద్యార్థులకు సమతుల ఆహారం అందిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు.



## ముల్కల కాల్వ గ్రామంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం

మిర్యాలగూడ జనవరి 4:-( వార్త మిర్రర్) పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం ముల్కలకాలువ గ్రామంలో శనివారం గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు . వైద్య శిబిరంలో52 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. మరియు 33 దూడలకు నట్టల నివారణ మందులను తాపించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి విఎల్ఓ వెంకటేశ్వర్లు, విఏ శ్రీకాంత్, విఏ సుభానా గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, విజయేందర్, డి శ్రీను, సందీప్, హరికృష్ణ, శ్రీను రైతులు పాల్గొన్నారు

## శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో ధనుర్మాస వేడుకలు




మిర్యాలగూడ , జనవరి 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీసాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్నం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, శ్రీనివాసబాబు, పద్మ, భవాని, కళ్యాణి, సుకన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు



## ఉప్పరి శేఖర్ సాగర ఆధ్వర్యంలో సగర సంఘం రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ సగర సంఘం 2025 క్యాలెండర్ ను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర సలహా దారులు కె.పి రామ్ సగర, ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, రామ చంద్రయ్య సగర, చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర యువజన అధ్యక్షులు మర్క సురేష్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, యాదాద్రి సగర అన్నదాన సత్రం అధ్యక్షులు కె.పి రాములు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ నార్లకంటి నరేందర్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి దామోదర్ సగర, కార్యనిర్వహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ సగర, కోశాధికారి నారాయణ సగర, గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు సీతారాం సగర, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి ఎం శేఖర్ సగర, యువజన కార్యనిర్వాహక కార్యదర్శి మంకుశ సగర, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సగర బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పెన్సిల్ ఆర్ట్ తో వేసిన చిత్రపటాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి అందజేసిన ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్- ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాన్ని పెన్సిల్ హార్ట్ వేసి ఎమ్మెల్యే గారికి బహుకరించిన శ్రీనివాస్ –కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు అంజయ్య, జక్కలి విక్రం తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలోని డబుల్ బెడ్ రూంలను మరమ్మత్తు చేసి పంపిణీ చేయాలి

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, సిపిఎం నేతలు**








మిర్యాలగూడ, జనవరి 4:-( వార్త మిర్రర్) : గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో పట్టణ పేద ప్రజల కోసం నిర్మించిన 560 డబుల్ బెడ్ రూం ఇండ్లను సిపిఎం బృందం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. గత ఆరేడు సంవత్సరాల క్రితం పేద ప్రజల కోసం డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించారని, అక్కడ మౌలిక వసతులు లేకపోవడంతో పంపిణీ చేయలేదని దీంతో ఆ ఇండ్లు శిధిలావస్థలో చేరుకున్నాయని తెలిపారు. అప్పటినుండి ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో ఆ ఇందిరమ్మ ఇండ్ల విషయంపై పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని ఆ లబ్ధిదారులకైన ఇండ్లు కేటాయించాలని, లేకపోతే ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి వెంటనే వారికి ఇండ్లను అందించాలని డిమాండ్ చేశారు. అక్కడ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. దానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించి ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు అందించి ఆదుకోవాలన్నారు. పార్టీ పిలుపుమేరకు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన చేస్తున్నామని వీటిని పంపిణీ చేయాలని సోమవారం మండల, జిల్లా కేంద్రాలలో సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బవాండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగా రెడ్డి, రేమిడాల పరశురాములు నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, గోవర్ధనా, కోటిరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కందుకూరి రమేష్, శరాబ్రెడ్డి, రుద్ర సైదులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీలను సిద్ధం చేయాలి





మిర్యాలగూడ జనవరి 4:- ఈ ఏడాది మొక్కలు నాటే కార్యక్రమానికి నర్సరీలను సిద్ధం చేయాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఏడవెల్లి శేఖర్ రెడ్డి కోరారు. శనివారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాలులో జరిగిన మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సరీ ఏర్పాటు స్థల సేకరణ చేసి మట్టి, మొక్క విత్తనాలతో బ్యాగులు నింపాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 46 నర్సరీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం పనులు వేగవంతం చేసేందుకు ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి పనులు చేయాలని, కనీసం 25 మంది కూలీలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాదిలో చేయాల్సిన పనులు, పంట కాల్వల పనులు గుర్తించాలని, అంచనాలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఎంపిడీఓ ఎం. శేషగిరిశర్మ, సహాయ గ్రామీణాభివృద్ధి అధికారులు బాలకృష్ణ, నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో అదనపు భవనాన్ని ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ జనవరి 4:- (వార్త మిర్రర్): మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయం అదనపు భవనాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రస్తుత భవనంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పనులు కూడా చేస్తుండటంతో, చాలిచాలకుండ ఉండటంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఏసీడీపీ నిధులు, సబ్ కలెక్టర్ నిధులు, దాత జి.వెంకటయ్య ఆర్థిక సహాయంతో అదనపు భవనాన్ని నిర్మించామని తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ ను, దాత తనయులు గణేష్, నవీన్లను తహసీల్దార్ సన్మానించి మేమేంటోలను అందజేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, రైస్ మిలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి, మిల్లర్ గుడిపాటి నవీన్, దామరచర్ల తహసీల్దార్ జవహర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, టూ టౌన్ సిఐ పి.నాగార్జున, డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు టీ.రామకృష్ణ, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు






# గ్రేటర్ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**గ్రేటర్ హైదరాబాద్**

**నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4....రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గ వారీగా మంజూరు చేసిన నేపథ్యంలో జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ని ముమ్మరంగా కొనసాగిస్తుందని తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక లోని తమ క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను మాత్రమే సర్వే చేయాలని నిర్దేశించిన నేపథ్యంలో గ్రేటర్ పరిధిలో 10 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, రెవెన్యూ జిహెచ్ఎంసి ఉద్యోగులు సిబ్బందితో ఇంటింటి సర్వే చేస్తూ వివరాలను సేకరిస్తున్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు అందేలా, సొంత జాగా ఉన్న వ్యక్తులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అలాగే ప్రజలందరూ సర్వేకు సహకరించాలని మధ్యవర్తులను దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జనవరి 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. తార్నాక పరిధిలో సర్వేను వేగవంతం చేస్తూ వివరాలను త్వరగా సేకరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, బిల్ కలెక్టర్లు, యు సి డి, ఆపరేటర్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4 : పురుగుల మందు తాగి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య లో జరిగింది. రాయికల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అయిన తుప్పతి ఐలయ్య వ/ పోచాలు, 53 సంవత్సరాలు, కురుమ, అయోధ్య గ్రామం అనునతనికి "అతని కుమార్తె ఆయిన తుప్పతి వనిత, 28-సంవత్సరాలు కు మతిస్థిమితం సరిగా లేక పెండ్లికాకుండా ఇంటి వద్దనే ఉంటున్నదనే బెంగతో మన స్థాపం చెంది" మృతుడు ఐలయ్య తేదీ 03-01-2025 న రాత్రి 9:30 కు అయోధ్య లో ఇంటి వద్ద పురుగుల మందు తాగగా ఈరోజు 04-02-2025 న ఉదయం 9:00 గంటలకు కరీంనగర్ కేశవ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించినాడు. మృతుని కొడుకు తుప్పతి హరిప్రసాద్ ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది రాయికల్ ఎస్ఐ. సిహెచ్. సుధీర్ రావు తెలిపారు.



## మహా న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన.. చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర మహా న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నిజాన్ని ప్రజలకు ,ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా ఉండి నిష్పక్షపాతంగా వార్తలు ప్రదర్శిస్తున్న మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మునుముందు కూడా వారు ఇలాంటి వార్తలని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపిన ఎసిపి మధుసూదన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్,ఎస్సైయాదగిరి గౌడ్,పోలీస్ సిబ్బంది , మహా న్యూస్ రిపోర్టర్ కనకమోని శ్రీనివాస్, యాదగిరి,మల్లేష్,నరేష్,రాజేష్,సాయిలు తమ్మకొండ శ్రీను,పలువురు విలేకర్లు పాల్గొన్నారు...



## సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీలో భూపతిపూర్ విద్యార్థిని ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4 : నేడు జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీలో రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొడ్డుపల్లి రక్షిత జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి ప్రతిభా పోటికి ఎంపిక అయింది అని ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెంతల వెంకట రమణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని రక్షితను, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వంశీధర్ రావు ను ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు అభినందించారు.



## ఉప్పల లింగస్వామిని సన్మానించిన ఐఎన్టియుసి నాయకులు

**ఉప్పల సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి -చెక్క నరసింహా**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : మునుగోడు నియోజకవర్గ ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కె బడే సాబ్ గారి ఆదేశానుసారం నూతన సంవత్సరం సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు, నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు, తను చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు, ఐఎన్టియుసి నా యకులు చెక్క నరసింహ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ , నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్ , నారాయణపూర్ మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,జనగాం మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య. సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ ,యూత్ కాంగ్రెస్ నాయకులు శంకర్, మాజీ ఐఎన్టిసి గ్రామ శాఖ అధ్యక్షులు చెక్క విజయ్ మైనారిటీ జిల్లా నాయకులు ఎండి కైసర్. చెక్క కిరణ్ . కిష్టం నవీన్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : చౌటుప్పల పురపాలక సంఘం 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ- భాస్కర్ ముద్రించిన 2025 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ను మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి తమ కరకమలంలచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు మంచిగా పండాలని నియోజకవర్గంలోని ప్రజలు మద్యపానానికి దూరంగా ఉండాలని గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు మూసివేసే విధంగా ప్రజలలో చైతన్యం తేవాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, సత్యదేవా సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురుస్వామి, నాయకులు కాసోజు లింగాచారి, గుర్రం వెంకటేశం, కాసోజు గోవర్ధనచారి,సుక్క సుదర్శన్, ఓర్సు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఎన్జీవోస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన విసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4 ఓయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ సెనేట్ హాల్ ల్లో ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ పొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి, ఓఎస్డీ టు వి.సి. జితేందర్ నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగే మార్పులకు ఉద్యోగులందరు సహకరించాలని, కలిసి పనిచేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కీర్తిని ఉన్నత విద్యారంగములో ముందుకు తీసుకొని పోవాలని కోరుతూ ఉద్యోగ సంఘాలను అభినందిస్తూ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులతో పాటు జ్ఞానేశ్వర్,నాగరాజు శివ శంకర్, అక్బర్ బైగ్, విజయకుమార్, భీమయ్య శంకరయ్య, రవి, అశోక్ కేతావత్ శంకర్ నాయక్, యూసఫ్, భూమరావు రాకేష్ పాటు టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రైనేజీ నిర్మాణం లో నాణ్యత పాటించని కాంట్రాక్టర్.. ప్రాణాలతో చెలగాటమాడుతున్న డ్రైనేజీ నిర్మాణాలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి రాగిరి కృష్ణయ్య ఎండి పాషా గోశిక కరుణాకర్ ఆధ్వర్యంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా వచ్చే సర్వీస్ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇట్టి డ్రైనేజీ నిర్మాణాలు నాణ్యత ప్రమాలను పాటించకుండా నాసిరక పనులు చేస్తున్నారు అదేవిధంగా చౌటుప్పల్ చెరువు నుండి అలుగు నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో నిర్మిస్తున్న డ్రైనేజీ నుండి వర్షాలు కురిసినప్పుడు వచ్చే వరదలకు సరిపోవు ఈ డ్రైనేజీ వాటి విస్తరణ పెంచాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తు చౌటుప్పల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి డ్రైనేజీ మీద వేసే స్లాబు చిన్న ఆటో వెళ్లిన బైక్లు వెళ్లిన కూలిపోయే పరిస్థితి ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి రాగిరి కృష్ణయ్య ఎండి పాషా గోశిక కరుణాకర్ అన్నారు. డ్రైనేజీ మీద స్లాబ్ వేసి పది రోజులు కూడా కాకుండానే చౌటుప్పల లోని డ్రైనేజీలా స్లాబ్ మూతలు పగిలిపోవడం ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరుగుతుందని ప్రజలకు ప్రమాదంగా మారాయని ధర్నా నుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బత్తుల దాసు, బత్తుల లక్ష్మయ్య, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జటంగి కృష్ణ, భావనలపల్లి స్వామి, సోమరాజు, బత్తుల రమేష్,తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ ఆర్డీవో వినతిపత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారులు

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు చౌటుప్పల్ ఆర్డీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము 2009 లో ఎగిసిపడిన మహత్తర మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, అనేక పోరాట కార్యక్రమాలను తీసుకొని చౌటుప్పల్ కేంద్రంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించడం జరిగింది. చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో నిరాహారదీక్ష దీక్షలు,ఆమరణ నిరాహారదీక్షలతో పాటు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలలైనటువంటి హైవేపై ధర్నాలు, సడక్ బంద్, వంటావార్పు, మానవహారం,సకలజనుల సమ్మె మొదలైన కార్యక్రమాలను చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చేపట్టి,అనేక లాఠీచార్జిలను ఎదుర్కొన్నాము. ఈ సందర్భంగానే అనేక కేసులకు గురై, కొందరం రౌడీషీటర్ కేసులను కూడా ఎదుర్కొన్నాము. కేసుల ఫలితంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జైలుకు వెళ్లిన మొట్టమొదటి విద్యార్థి జేఏసీ నాయకులంగా నిలిచామని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, అందుకోసం ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లును నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం గడిచిపోయినా గాని, ఉద్యమకారుల ఊసే ఎత్తడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో అనేక అవమానాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురై ఉద్యమాన్ని ముందుకు నడిపించాము. ఆ సమయంలో నమోదైన కేసులకు ఒక్కొక్కరం 10 నుండి 12 సం,,రాలు కేసుల చుట్టూ తిరిగడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని,మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలాన్ని ఇచ్చి, ఇల్లు నిర్మాణానికి 10 లక్షల రూ,,లను మంజూరు చేసేటట్లుగా, ఒక G.O



తీసుకురావాలి. అదేవిధంగా అర్హత వున్న ఉద్యమకారులకు ఉద్యోగాలలో ఒక 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చి అన్ని పథకాలలో రాయితీ కల్పించాలి. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటను అతి త్వరగా నెరవేర్చాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, కట్టెల లింగస్వామి, గుంటోజు ఆంజనేయ చారి, బోయ లింగస్వామి, బోరేం ప్రకాశ్ రెడ్డి, బర్రె సుధాకర్, ఎస్.కె మున్నా,గరిశె మహేశ్, గుండెల లింగస్వామి, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వినగర్లో పోస్టర్ కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభం

కాప్రా,వార్త మిర్రర్,జనవరి 4:కిడ్స్ ప్రీ స్కూల్స్ పై రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం ఎస్వీ నగర్ లో పోస్టర్ కిడ్స్ ప్రీస్కూల్ ను ఆయన ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఐటీ ఉద్యోగ రంగాలు రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ ఉండడంతో ప్రతి ఇంట్లో భార్యాభర్తలు ఉద్యోగాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆలనా పాలనతో పాటు చదువులపై ఆసక్తి కల్పించే ప్రీ కిడ్స్ స్కూల్స్ పై దృష్టి సారిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అందరికీ అందుబాటులో ఎస్వీ నగర్ లో పోస్టర్ కిడ్స్ ప్రీ స్కూల్ అన్ని హంగులతో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటుచేసిన నిర్వాహకులు లేఖ నాయర్, లతికా నాయర్ లను అభినందించారు. ఇంటర్నేషనల్ ప్రమాణాలతో,అనుభవం కలిగిన కేర్ టేకర్లు,బోధన సిబ్బందితో పోస్టర్ కిడ్స్ ప్రీస్కూల్ను ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు లేఖ నాయర్,లతికా నాయర్ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి,వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్స్ కౌకుట్ల కృష్ణారెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్,కౌకుంట్ల అనంతరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాగారం అధ్యక్షులు తేళ్ల



శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,బిజెపి ఉపాధ్యక్షులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు షాజీ నాయర్,భువనేంద్ర లాయర్, స్థానిక నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ జనవరి 04 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా సొంత స్థలం ఉన్న వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం పొందిన తరవాతే లబ్ధిదారులను కలెక్టర్ ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితాను ముందుగా గ్రామసభలో ప్రదర్శించాక సమీక్షించి ఆ తర్వాత ఫైనల్ చేస్తారు అని అన్నారు. 400 చదరపు అడుగుల్లో ఇంటి నిర్మాణం చేపట్టాలి. కిచెన్, బాత్రూం ప్రత్యేకంగా ఉండాలి. ఆర్ సీసీ రూఫ్తో ఇంటిని నిర్మించాల్సి ఉంటుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనంతరం జాబితాను గ్రామ, వార్డుసభలో ప్రదర్శిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,మాజి జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, డీఈ రామ నర్సింహా రెడ్డి, ఆర్ డబ్లు ఎస్ డిఈ నాగేష్, ఎంపిడిఓ డానియల్,మాజి



సర్పంచ్ శివయ్య,నారాయణ నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర బాలు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, ఎంపిడిఓ సిబ్బంది లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4... మాణికేశ్వర్ నగర్ బస్తీలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మానికేశ్వరి నగర్ కు చెందిన కాంగ్రెస్ శ్రేణులు మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ నాయకులు లాజరస్, ఆముల శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, గండికోట వెంకటేష్, లింగయ్య, జైదీప్, అశోక్, ఇ.నర్సింహ, బోదాస్ వెంకటేష్, ముత్తయ్య,పల్లపు కుమార్, కె.నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## సాంఘిక శాస్త్ర ప్రతిభా పరవ పరీక్షలో విజేతలుగా నిలిచిన త్రినిటీ విద్యార్థులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 : తెలంగాణ రాష్ట్ర సోషల్ ఫోరం, గాంధీ గ్లోబల్ ట్రస్ట్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరవ పరీక్ష పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలలో త్రినిటీ విద్యార్థులు సాధించిన స్థాయిలను బట్టి ప్రథమ స్థానంలోఎ,మనోజ్, ద్వితీయ స్థాయిలో జి,వివేకాదిత్య ఆర్ ఆదిత్య, తృతీయ స్థాయిలో కె,అక్షర, వై భవ్యశ్రీ, ఎస్ లాస్య శ్రీ, కె ప్రణీత్,ఎన్ పూర్ణచంద్రా లను జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించి ఇదే విధంగా అన్ని సబ్జెక్టుల్లో ప్రతిభ చూపి, భవిష్యత్తులో సివిల్స్, గ్రూప్ పరీక్షలకు పదవ తరగతి విద్యార్థులను ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశం అని గాంధీ గ్లోబల్ ట్రస్ట్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జీని మంజుల,చైర్మన్ కె వి బి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రైతులకు ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు ఇస్తావు రేవంత్?

### కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఎకరానికి 17.500 బాకీ పడ్డ రైతు భరోసా.!

### యాదాద్రి జిల్లాలో గ్రామ గ్రామాన ఇంటింటిపై వెలసిన పోస్టర్లు.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ఎప్పుడు రేవంత్.! అంటూ గ్రామ గ్రామాన, ఇంటింటికి వెలసిన పోస్టర్ లు ఒక్క ఎకరానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డది వివరంగా రైతులకు అర్థమయ్యేలా.! పోస్టర్ లు తయారు చేసి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి అంటించిన బిఆర్ఎస్ శ్రేణులు 1, ఎకరానికి 17.500/ 2 ఎకరాలకు 35000/3. ఎకరాలకు 52,500/4. ఎకరాలకు 70.000/5 ఎకరాలకు 87.500/6. ఎకరాలకు 1.05.000/7 ఎకరాలకు 1.22.500 కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బాకీ పడ్డదని వెలసిన పోస్టర్ లు పోస్టర్లు చూసిన రైతులు లెక్కలేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం తెలిసిందని నిర్ధారించుకుంటున్నా, కెసిఆర్ ప్రభుత్వం రైతుకు సకాలంలో అందించేదని, నాటి ప్రభుత్వ పరిపాలనను గుర్తు చేసుకుంటున్నారు రైతులు



## దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు నిషేధిత ప్లాస్టిక్ సంచులు స్వాధీనం, 12 వేల జరిమానా



మిర్యాలగూడ జనవరి 4:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ శనివారం పట్టణంలోని దుకాణాలలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తుందటంతో 81 దుకాణాలలో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి 50 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు, సుమారు రూ.12,000లు జరిమానా విధించారు. ఎన్నో సార్లు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విక్రయించవద్దని, వాడవద్దని చెప్పిన వాడుతున్నారని అందుకే తనిఖీలు నిర్వహించామని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. అదేవిధంగా పండ్ల మండీలను కూడ తనిఖీ చేసి అరటి పండ్లు, మామీడి పండ్లు రసాయనాలతో పక్వానికి తీసుకు రావద్దని అలా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఎండిజాఫర్ లు. తదితరులు పాల్గొన్నారు.